# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల సంఘాల ఐక్య వేదిక (ఫోరం)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్

***సర్క్యులర్ తేది: 29-01-2015***

**బిఎస్ఎన్ఎల్ పరిరక్షణ కోసం ప్రధానమంత్రికి మెమోరాండం పై సంతకాల సేకరణ కార్యక్రమం**
**ఫిబ్రవరి 25న పార్లమెంటు వద్ద ప్రదర్శన లోపాల్గొనేందుకు ఏర్పాట్లు**

కామ్రేడ్స్,

బిఎస్ఎన్ఎల్ పరిరక్షణ కోసం ప్రధానమంత్రికి సమర్పించే మెమోరాండం పై కోటి మంది ప్రజల సంతకాలు సేకరించాలని ఫోరం పిలుపునిచ్చింది. కానీ ఈ కార్యక్రమం కొన్ని జిల్లాలలోనే ప్రారంభమయింది. దీనిని ఫిబ్రవరి 10 లోగా పూర్తిచేసి ఫిబ్రవరి 15 లోగా ఫోరం కన్వీనరు కామ్రేడ్ నంబూదిరికి పంపించాలి. దీనిని గుర్తించి అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించి ఫిబ్రవరి 10లోగా పూర్తి చేయాలి. ఉద్యోగుల సంఖ్యకు 50 రెట్లు సంతకాలు సేకరించాలని ఫోరం పిలుపునిచ్చింది. మన సర్కిల్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల మొత్తం సంఖ్య 24,235. దీనికి 50 రెట్లు 12,11,750. దీనికన్నా కొంత ఎక్కువగా 15 లక్షల సంతకాలు సేకరించాలని సర్కిల్ ఫోరం ఇంతకుముందే పిలుపునిచ్చింది. వివిధ జిల్లాలలో ఉద్యోగుల సంఖ్య, సేకరించాల్సిన సంతకాల సంఖ్య దిగువన ఇస్తున్నాము:

1. హైదారాబాద్- సిజిఎం ఆఫీసుతో కలిపి ఉద్యోగుల సంఖ్య 6762 (5759+1003); సేకరించాల్సిన సంతకాలు 3,50,000
2. ఆదిలాబాద్- ఉద్యోగుల సంఖ్య 401, సంతకాలు 35000
3. అనంతపురం- ఉద్యోగుల సంఖ్య 776; సంతకాలు 40,000
4. చిత్తూరు- ఉద్యోగులు 954; సంతకాలు 50,000
5. కడప- ఉద్యోగులు 470; సంతకాలు 35,000
6. తూర్పు గోదావరి- ఉద్యోగులు 1551; సంతకాలు 1,00,000
7. గుంటూరు- ఉద్యోగులు 1452; సంతకాలు 1,00,000
8. కరీంనగర్- ఉద్యోగులు 677; సంతకాలు 40,000
9. ఖమ్మం- ఉద్యోగులు=563; సంతకాలు 40,000
10. కృష్ణ- ఉద్యోగులు 1775; సంతకాలు 1,00,000
11. కర్నూలు- ఉద్యోగులు 850; సంతకాలు 50,000
12. మహబూబ్ నగర్- ఉద్యోగులు 588; సంతకాలు 35000
13. మెదక్- ఉద్యోగులు 519; సంతకాలు 35000
14. నల్గొండ- ఉద్యోగులు 40,000
15. నెల్లూరు- ఉద్యోగులు 752; సంతకాలు 50,000
16. నిజామాబాద్- ఉద్యోగులు 580; సంతకాలు 40,000
17. ప్రకాశం- ఉద్యోగులు 749; సంతకాలు 50,000
18. శ్రీకాకుళం- ఉద్యోగులు 465; సంతకాలు 35,000
19. విజయనగరం- ఉద్యోగులు 451; సంతకాలు 35,000
20. విశాఖపట్నం- ఉద్యోగులు 1432; సంతకాలు 80,000
21. పశ్చిమ గోదావరి- ఉద్యోగులు 1186; సంతకాలు 1,00,000
22. వరంగల్- ఉద్యోగులు 688; సంతకాలు 50,000

సంతకాల సేకరణ కార్యక్రమాన్ని-

1) ల్యాండ్ లైన్ వినియోగదారుల వద్దకు వెళ్ళి సంతకాలు చేయించటం

2) ఎన్‌జిఓలు, పోస్టల్, ఇన్సూరెన్సు, బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, తదితర ఉద్యోగులు వుండే కార్యాలయాలకు వెళ్ళి వారితో సంతకాలు చేయించటం; ఈ విధముగా వెళ్ళేముందు సంబంధిత యూనియన్లకు జిల్లా ఫోరం తరపున లెటరు ద్వారా సహకారాన్ని కోరుతూ విజ్ఞప్తి చేయటం; ఏఐటియుసి, సిఐటియు, బిఎంఎస్, ఐఎన్‌టియుసి తదితర కేంద్ర ట్రేడ్ యూనియన్లకు కూడా ఇదే విధముగా విజ్ఞప్తి చేసి ఆ సంఘాల వెనుక వున్న కార్మికుల వద్దకు సంతకాల సేకరణకు వెళ్ళాలి.

3) పట్టణాలలో ముఖ్యమయిన సెంటర్సులో సంతకాల సేకరణ.

ఈ విధముగా ప్లాన్ చేసుకుని అందుకు తగిన విధముగా దళాల్ని తయారుచేసి కార్యక్రమాన్ని అమలుచేయాలి.

సంతకాలు సేకరించాల్సిన మెమోరాండం నమూనాను, సంతకాలు సేకరించే సందర్భముగా ప్రజలకు ఇవ్వాల్సిన కరపత్రం నమూనాను, ఇతర సంఘాల సహకారాన్ని కోరుతూ రాసే లెటరు నమూనాను ఈ సర్క్యులర్‌తో పాటు జత పరుస్తున్నాం.

ఈ కార్యక్రమం జయప్రదం చేసేందుకు వీలుగా తగిన ప్రణాళిక తయారు చేసి అందుకనుగుణముగా దళాలను ఏర్పాటు చేసి ఫిబ్రవరి 10లోగా పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఫోరం కమిటీలకు విజ్ఞప్తి చేస్తున్నాము. జిల్లా స్థాయిలో అన్నీ యూనియన్లు కలిసి ఫోరం అధ్వర్యములో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సంతకాల సేకరణ అయిన తరువాత ఆ బండిల్సును ఫిబ్రవరి 15 లోగా ఫోరం కన్వీనరు కా. నంబూదిరికి "Com V.A.N.Namboodiri, Convener, Forum of BSNL Non-Executive/Executiv Unions/Associations, D-7, Telegraph Place, Near Gole Market, New Delhi-110 001" అడ్రస్‌కు జిల్లా ఫోరంలు డైరెక్టుగా పంపించి సర్కిల్ ఫోరంకు సమాచారం తెలియజేయాలి.

### పార్లమెంటు వద్ద ప్రదర్శనలో పాల్గొనే విషయం

ఫిబ్రవరి 25న పార్లమెంటు వద్ద ప్రదర్శన చేసి కోటిమంది సంతకాలతో బిఎస్ఎన్ఎల్ పరిరక్షణ కోసం ప్రధానమంత్రికి మెమోరాండం సమర్పించాలని ఫోరం నిర్ణయించింది. కాబట్టి ఈ ప్రదర్శనలో పాల్గొనేవారు వెంటనే టికెట్లు బుక్ చేసుకోవాలి. ఏ యూనియన్ ఏర్పాట్లు ఆ యూనియనే చేసుకోవాలి. సాధ్యమయినంత ఎక్కువమంది ఈ ప్రదర్శనలో పాల్గొనేలా చూడాలి.

**సంతకాల సేకరణ కార్యక్రమాన్ని, పార్లమెంటు వద్ద ప్రదర్శనను జయప్రదం చేయండి**

**మార్చి 17 నుండి నిరవధిక సమ్మెకి సంసిద్ధం కండి.**

***అభినందనలతో...***

**(జె. సంపత్‌రావు)**
సర్కిల్ కార్యదర్శి, బిఎస్ఎన్ఎల్ఇయు
**ఫోరం కన్వీనర్**

**సిహెచ్. చంద్రశేఖరరావు**
సర్కిల్ సెక్రటరీ, ఎన్ఎఫ్‌టిఇ

**ఎ. విశ్వనాథ్**
సర్కిల్ సెక్రటరీ, ఎస్ఎన్ఇఎ

**బి. శ్రీనివాస రెడ్డి**
సర్కిల్ సెక్రటరీ, ఎఐబిఎస్ఎన్ఎల్ఇఎ

**సిహెచ్.వెంకటేశ్వర్లు**
సర్కిల్ సెక్రటరీ, ఎఫ్ఎన్‌టిఓ

**ప్రేమ్‌నాథ్**
సర్కిల్ సెక్రటరీ, బిటిఇయు

**జి. వీరభద్రరావు**
సర్కిల్ సెక్రటరీ, ఎఐజిఇటిఓఎ

**ఎమ్. సంపత్‌కుమార్**
సర్కిల్ సెక్రటరీ, ఎస్ఎన్ఎటిటిఎ